## 11

## మూల వాక్యము: 1 కొరింథీయులకు 10:16-22; 11:17-34

# కొరింథీయులకు పౌలు ఉపదేశములు

ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించిన పౌలు బోధ 1 కొరింథీయులకు పత్రికలో రెండు భాగాలలో ఉంది (10:16-22; 11:17-34).[1] ఆరాధనకు యితర క్రైస్తవులతో మనము "కూడినప్పుడు," మనము ప్రభువు రాత్రి భోజనమును ఆచరించాలి (1 కొరింథీయులకు 11:17, 18, 33, 34; 20 వచనం చూడు). ఆదివారమున ఆచరించాలి (అపొస్తలుల కార్యములు 20:7). మూల బోధతోపాటు, ప్రభువు రాత్రి భోజనము ఆచరించుటకు యిబ్బంది కలిగించు మొదటి శతాబ్దపు సంఘ సమస్యలను గురించి పౌలు ప్రత్యేకించి సూచించాడు.

### 1 కొరింథీయులకు 10:16-22

ఈ పాఠ్యభాగములోని మూల వాక్యములను పరీక్షించుట ద్వార ప్రభువు రాత్రి భోజనము గురించి బైబిల్ విద్యార్థికి పూర్ణమైన అవగాహన ఇవ్వగలదు:

*"దీవించు పాత్ర"* (16 వచనం). "పాత్ర" అనగా పౌలు అర్థము పాత్రలో ఉన్నది. అక్షరార్థమైన పాత్రకాదు. జనులు త్రాగేది పాత్రను కాదు మరియు దానిలోనిది. మనము పాత్రను "దీవించము," దానికంటె మేలుగా, మనము పాత్రలోని వాటివలన దీవించబడతాము, అది యేసు రక్తమును తెలుపుతుంది.

*"క్రీస్తు రక్తము"* (16 వచనం). యేసు రక్తము అక్షరార్థమైన పాత్రయని పౌలు అర్థము కాదు లేదా కేవలము అక్షరార్థమైన పాత్ర అని కాదు, కాని ద్రాక్షారసపు పాత్ర త్రాగుటవలన ఆయన రక్తము ఆత్మీయముగా పంచుకొనబడుతుంది.

*"మనము విరుచు రొట్టె"* (16 వచనం) ప్రభువు రాత్రి భోజనములో మనము తినునది అక్షరార్థమైనది. పౌలు రొట్టెను గురించి బోధించాడు, యేసు శరీరము కాదు, రొట్టె విరవబడుతుంది. రొట్టెను ఉపయోగించుటవలన యేసు శరీరమునకు గురుతుగా ఉంటుంది, కొరింథీయులు ఆత్మ సంబంధముగా యేసు శరీరమును ఘనపరచుటకు, అది ఉన్నట్లుగా చేయవలసియుంది.

*"క్రీస్తు శరీరము"* (16 వచనం). పౌలు యేసు శరీరమును గూర్చి వ్రాసినప్పటికీ, యేసు భౌతిక దేహము విరువబడి మరియు భుజించబడెనని అతని భావము కాదు. క్రైస్తవులు రొట్టెను భుజించారు అని చెప్పెను, వారు అక్షరార్థముగా యేసు శరీరమును తిన్నారని కాదు.

"*ఒకే రొట్టె*," రెండు సార్లు ప్రస్తావించబడినది (17 వచనం), పదార్థమును తెలుపుతుంది ఎన్ని రొట్టెలు అనేది కాదు. Heinrich Meyers ఖచ్చితముగా చెప్పాడు, "*రొట్టె యొక్క ఏకత్వము సంఖ్యాపరముగా అవగాహన చేసుకోకూడదు* ... కాని *పరిమాణాత్మకముగా*, ఒకదానివలె మరియు *రాత్రి భోజనము రొట్టెవలె* అర్థము చేసుకోవాలి."[2] రొట్టెను తినుట, ఒకే పదార్థము, పాల్గొనేవారందరిని ఏకీభవించునట్లు చేయాలి, ఆత్మీయ భావములో వారు ఒకటి అవుతారు.

*"ఒక్క శరీరము"* (17 వచనం). పౌలు క్రీస్తు భౌతిక శరీరపు ఆలోచననుండి సంఘపు ఆలోచనకు సాగిపోయాడు. Marvin. R. Vincent పౌలు గురించి సూచించాడు, "అక్షరార్థపు భావమునుండి, ప్రభువు శరీరమునకు [16 వచనం], రూపాలంకారమునకు, విశ్వాసుల శరీరము సంఘమునకు కొనసాగించాడు."[3]

*"ప్రభువు పాత్ర"* (21 వచనం). ఈ పాత్ర "దీవించు పాత్రకు" సమానమైనది (16 వచనం). క్రైస్తవులు పాత్రను కాదు పాత్రలోనిది త్రాగుతారు.

*"దయ్యముల పాత్ర"* (21 వచనం). దయ్యములను ఆరాధించువారు ఒకే పాత్రలోనిది త్రాగరు, మరియు అనేక సంఘములుగా విస్తరించియున్న క్రైస్తవులు ఒకే పాత్రలో త్రాగరు. "పాత్ర" దానిలోని ద్రవమును సూచిస్తుంది మరియు అది దేనిని సూచిస్తుందో అదే, అక్షరార్థమైన పాత్ర కాదు.

*"ప్రభువు బల్ల"* (21 వచనం). అలంకార రూపముగా పౌలు "బల్ల" మీద ఉన్న దానిని సూచించాడు మరియు బల్లను కాదు. ప్రభువుకు ఒకే ఒక బల్ల అని పౌలు సూచించుట లేదు లేదా దయ్యములకు ఒకే ఒక బల్ల ఉందని సూచించుట లేదు.

*"దయ్యముల బల్ల"* (21 వచనం). దయ్యముల "బల్ల" అలంకార రూపమైయున్నది అది బల్ల ఉన్నదానిని ప్రభువు "బల్లతో" సమమైనదానివలె సూచిస్తుంది. దయ్యములకు ఒకే ఒక బల్ల ఉన్నదని పౌలు భావన కాదు; "బల్ల" బల్లమీద అర్పించబడిన పదార్థముల స్థానంలో, అన్యదేవతలను ఆరాధించుటకు బల్లమీద ఉంచబడినవని ఉపయోగించాడు.

వీటిలో కొన్ని భావనలకు లోతైన పరీక్ష అవసరము.

**"దీవించు పాత్ర"**

నామవాచకము "దీవించు" (*eulogia*) అనేది ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించి 1 కొరింథీయులకు 10:16లో మాత్రమే కన్పిస్తుంది. అది సజాతీయ క్రియ (*eulogeo*), రొట్టెను "దీవించుటకు" ఉపయోగించబడెను (మత్తయ 26:26; మార్కు 14:22) మరియు పాత్రను దీవించుటకు ఉపయోగించబడెను (1 కొరింథీయులకు 10:16). "కృతజ్ఞతలు" (*eucharisteo,* "eucharist" తర్జుమా చేయబడెను) పాత్ర కొరకు కృతజ్ఞతలు చెల్లించుటకు కూడ అన్వయించబడుతుంది (మత్తయి 26:27; మార్కు 14:23; లూకా 22:17) మరియు రొట్టెకు కూడ అన్వయించబడుతుంది (లూకా 22:19). "దీవించు" మరియు "కృతజ్ఞతలు" పరస్పరము మార్చి ఉపయోగించబడినవి. "దీవించు అనేది పాత్రకు దీవెనను జతచేయుటను తెలుపదు, కాని దానికొరకు చేయు ఒక రకమైన ప్రార్థన."[4]

"దీవించు పాత్ర" నేపథ్యం గురించి కనీసము మూడు సూచనలు చేయబడినవి:

> ... (i) హెలీనియుల భోజనముల యొక్క పూర్వ చరిత్ర (ii) యూదుల ఇండ్లలోని ప్రతి దినపు భోజనము లేదా "ప్రత్యేకమైన" యూదుల భోజనపు రూపమైయుండవచ్చును ... (iii) ... పస్కా భోజనపు సందర్భము ... చాలా మంది రచయితలు ... *దీవించు పాత్ర* నాలుగు గిన్నెలలో మూడవదని గుర్తించారు, అయినప్పటికి కొందరు ... అది పస్కాలోని నాల్గవ గిన్నెను ఎక్కువ సూచిస్తుందని వాదిస్తారు.[5]

పస్కా యొక్క మూడవ గిన్నె "దీవించు పాత్ర" అని యూదులు పిలుస్తున్నందున,

పౌలు 1 కొరింథీయులకు 10:16లో ఈ విషయమును మనస్సులో ఉంచుకొని యున్నాడని కొందరు ఉపదేశములు నిర్ధారించారు. ఇది ఏకమైయుండవచ్చును లేదా పౌలు ద్వారా సామాన్యమైన పోలికయైయుండవచ్చును, కానీ, అది కాని ఇది కాని కడపటికి రుజువు చేయబడియుండవచ్చును. మూడవ గిన్నెను పస్కాలో ఉపయోగించుటకు సామాన్యమైన యూదుల ఆచారము పాత నిబంధనలో దీని గూర్చి ఏమియు చెప్పబడలేదు. యూదుల ఆచారమునుండి సాహిత్యాన్ని పౌలు ఎందుకు లేవనెత్తాడు – ప్రత్యేకముగా అన్యజనులతో కూడియున్న సంఘమునకు వ్రాస్తున్నప్పుడు ఎందుకు లేవనెత్తాడు? “దీవించు పాత్ర” అనే వాక్య భావమును ఉపయోగించుటకు ఇది కారణమైయుంటే, అతని సాధారణ పద్ధతికి అది మినహాయింపు అవుతుంది. ముందుగా సూచించబడిన నూతన నిబంధన ఆహారములను ఉత్కృష్టము చేయుటకు, ఆయన పాత నిబంధననుండి పరిభాషను ఉపయోగించాడు (రోమీయులకు 12:1; 1 కొరింథీయులకు 5:7; ఎఫెసీయులకు 5:2; ఫిలిప్పీయులకు 2:17), దైవావేశపూరితము కాని ఆచారములనుండి కాదు.

“రొట్టె” కంటే ముందుగా “గిన్నెను” ప్రస్తావించుట ప్రభువు రాత్రి భోజనపు ఆచరణ క్రమమునకు ఏ గుర్తు లేకపోవచ్చును. Meyers బహుశ సరియైయుండవచ్చును ఎందుకనగా ఆయన విశదీకరించినప్పుడు పౌలు మొదట గిన్నెను తెలిపాడని సూచించాడు “రొట్టెను గురించి ఎక్కువ కాలము, మరియు దానితో, ప్రత్యేకముగా ఇశ్రాయేలీయులు రొట్టెలో పాలుపొందే విషయమును చర్చించుటకు, *విగ్రహములకు మాంసము అర్పించుటకు సరిపోయింది.*”[6] ఇతర వాక్య భాగములు (మత్తయి 26:26–28; మార్కు 14:22–25; 1 కొరింథీయులకు 11:23–25). స్పష్టముగా రొట్టె గిన్నె కంటె ముందుగా తీసుకొనబడినదని చూపిస్తున్నాయి.

## “క్రీస్తు రక్తములో పాలుపొందుట”

1 కొరింథీయులకు 10:16లో “పాలు పుచ్చుకొనుట,” “సహవాస భోజనం” (KJV), మరియు “భాగము అనుభవించుట” (NIV) అనునవి “*koinonia*”కు తర్జుమాలు, అనగా కలిసి సాధారణముగా పాలుపొందుట (1 కొరింథీయులకు 10:18, 20 చూడు).

> *Koinonia* కూడిన సభ్యులు సంఘపు భాగాలు కాదు, కాని సంఘములోని సంబంధపు ఉనికి మరియు దాని ద్వార మధ్యవర్తిత్వము, సభ్యుల బాంధవ్యము మరియు ఒకరితో మరొకరు పాలుపొందుట లేదా సభ్యుల బాంధవ్యము మరియు సంఘమంతా పాలుపొందుట … అది ఉద్దేశపూర్వకముగా సాధారణ విషయముగా దానిలో అందరు సహవాసపు పాలిభాగస్తులౌతారు.[7]

పాత నిబంధన యాజకులు పేరు పెట్టిన బలిపీఠము మీద అర్పించిన జంతువుల భాగములను తినుట వలన బలిపీఠములో పాలుపొందుతారు (లేవీయకాండము 8:31). ప్రభువు బల్లనుండి భుజించేవారు మరియు విగ్రహాలు బల్లను భుజించేవారు, రెండూ యేసుతోను దయ్యములతోను పాలుపొందుచున్నారు. “వారు ప్రత్యేకముగా క్రీస్తుతోను మరియు తోటి క్రైస్తవులతోను పాలుపొందాలని పౌలు కోరాడు, దయ్యములతో కాదు, *దేవునికంటే బలిపీఠముతో* [ASV] ప్రత్యేకమైన కార్యపు ఆరాధన ద్వారా లేదా బలి ద్వారా సహవాసమును చేయాలని గట్టిగా నొక్కి చెప్పాడు.”[8]

పాత్ర మరియు రొట్టె సంస్కారమైయున్నవి, లేదా పాలుపొందుట, శరీములో మరియు యేసు రక్తములో పాలుపొందుటయైయున్నవి.

> "క్రీస్తు రక్తములో పాలుపొందుట" క్రీస్తుతో సహవాసపు జ్ఞాపకార్థపు గుర్తుకు అర్థమైయున్నవి, అక్షరార్థముగా ఆయన రక్తమును త్రాగుట కాదు, క్రీస్తు ప్రభువు రాత్రి భోజనమును స్థాపించినప్పుడు ఆయన ఇంకను చనిపోలేదు అనేది వాస్తవము. మరియు ఈ పాలు పొందుట ఆయనను జ్ఞాపకము చేసుకొనుటయై యున్నది, మరియు ఆయనను త్రాగుటలో కాదు [చూడు 1 కొరింథీయులకు 11:25 చూడు].[9]

ప్రభువు రాత్రి భోజనపు భౌతిక వస్తువులను తీసుకొనునప్పుడు ఆత్మీయముగా లోపల చేర్చుకొనవలసిన అవసరమును ఈ సందర్భము బాప్తిస్మమునకు పోల్చవచ్చును. ఒకడు భౌతికముగా సమాధిచేయబడినప్పుడు మరియు నీటిలోనుండి లేచినప్పుడు (రోమీయులకు 6:4–18) హృదయమునుండి విధేయత అవసరమైయున్నది. ఎవరు "పాపమునకు మునుపు దాసులో" వారు ఇప్పుడు "నీతికి దాసులు అవుతారు" (రోమీయులకు 6:17, 18). వారి పాపములు క్షమించబడెను మరియు బాప్తిస్మములో కడిగివేయబడెను (అపొస్తలుల కార్యములు 2:38; 22:16; కొలొస్సయులకు 2:12, 13). బాప్తిస్మము మరియు దానంతట అదే అలాంటి మార్పు కలుగజేయదు; హృదయపు పరివర్తన దానితో కలిసియుండాలి.

అదేవిధముగా, కేవలము మనము భౌతికముగా ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందితే ఆత్మీయముగా లబ్ధిపొందము. మనము ఆత్మీయత మరియు అన్యోన్యతను ప్రభువుతో కల్గియుండాలి, మరియు న్యాయమైన కోణములో మన తోటి క్రైస్తవులతో అన్యోన్యత కల్గియుండాలి.

> క్రైస్తవులు ప్రభువుతో భాగస్తులు మరియు ఒకరితో ఒకరు సహవాస కార్యములో ప్రధాన భాగమైయుంటారు, భాగస్వామ్యము బహు స్నేహము మరియు పూర్ణముగా ఉంటుందని ఆయన చెప్పాడు [1 కొరింథీయులకు 10:17 చూడు]: *మనమందరము ఆ యొక్కటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము.*[10]

## "గిన్నె," "బల్ల," మరియు "రొట్టె"

"గిన్నె," "బల్ల," మరియు "రొట్టె"ను గూర్చి వ్రాయుటలో పౌలు అలంకారమును ఉపయోగించాడు. ఈ ప్రత్యేకమైన సాహిత్య తంత్రమును "లక్షణ" అంటారు. దానియందు ఒక పదము దానితో కలిసిన దానిని సూచిస్తుంది. గిన్నె మరియు బల్ల అవి ఏమి కలిగియున్నవో వాటిని సూచిస్తాయి. ఒకే రొట్టె (*artos*) యేసును జీవపు రొట్టెను చూపుతుంది. "శరీరము" నకు రిఫరెన్స్‌ల (లేదా "ఒకే శరీరము" 1 కొరింథీయులకు 10:17లోవలె) సంఘమునకు చాలాసార్లు ఉపయోగించబడినవి (రోమీయులకు 12:5; 1 కొరింథీయులకు 12:13, 20; ఎఫెసీయులకు 1:22, 23; 2:16; 4:4; కొలొస్సయులకు 1:18, 24; 3:15). పాత్రలోని వాటిని యేసు దీవించాడు, పాత్రను కాదు. అలాగే, బల్లమీద ఉన్నదానిని పౌలు తెలిపాడు, బల్లను కాదు (1 కొరింథీయులకు 10:21).

ఎవరు ప్రభువు రొట్టెను తిని పాత్రలోనిది త్రాగుతారో వారు ఆయనతో ఆత్మీయంగా, పాలుపొందుచున్నారు మరియు ఆయన శరీరములో మరియు రక్తముతో పాలుపొందుచున్నారు.

మనము 1 కొరింథీయులకు 10:21లో సంభాషణను చూస్తాము: విగ్రహములకు బలి అర్పించిన వాటిని తినువారు ఆత్మీయముగా దయ్యములతో విగ్రహములకు ప్రతినిధులతో పాలివారగుచున్నారు.

**"దయ్యముల బల్ల"**

ఒకడు ప్రభువు పాత్రలోనిది మరియు దయ్యముల పాత్రలోనిది త్రాగనేరరు లేదా ప్రభువు బల్లలోను దయ్యముల బల్లలోను భుజింపనేరరని పౌలు వ్రాశాడు. అతడు అసాధ్యమును సూచించుటలేదు కాని పరస్పర విరుద్ధమైన రెండు ఆచారములను చేయుట పరస్పరము మినహాయించబడేవి. అన్య దేవతలతో వాటి బల్లయొద్ద పూజించేవాడు దయ్యమును పూజించుచున్నాడు వాటి బల్లలతో సహవాసము చేయుచున్నాడు అనేది పౌలు వాదనయైయుండెను. "చేయనేరరు" అనేది "అసంభవ్యమైన" అను భావముతో ఉపయోగించబడినది. మరియు యితర వాక్య భాగములవలె "కష్టములేకుండా ఉండదు" (లూకా 11:7; 1 యోహాను 3:9). "**చేయనేరరు** అనగా **చేయరు** అని అర్థము, ... మత్తయి 9:15; 12:34; 16:3. ..."[11]

దేవుడు ఒక్కడు మాత్రమే పూజింపబడవలసియున్నందున (మత్తయి 4:10), ఆయన అనుచరులు మరెవరిని మరియు దేనిని పూజించకూడదని ఆయన నిరీక్షిస్తాడు. మన భక్తి మరియు గౌరవమును దేవునికిగాని ఎవరికో లేదా దేనికో సమర్పించినట్లైతే ఆయన రోషముతో పురికొల్పబడతాడు: ఆయన రోషముగల దేవుడు (1 కొరింథీయులకు 10:22; నిర్గమకాండము 20:5; ద్వితీయోపదేశకాండము 4:24; 5:9; 32:16, 21).

పౌలు ప్రభువు బల్లయొద్ద మరియు విగ్రహముల బల్ల యొద్ద భుజించుటను విరుద్ధముగా నొక్కి చెప్పాడు (1 కొరింథీయులకు 10:16–22). క్రైస్తవులు విగ్రహాలకు అర్పించినవాటిని అన్య దేవతల బల్ల యొద్ద భుజించినట్లైయితే, వారు దయ్యమును ఆరాధించుటను కొనసాగిస్తున్నారు.

> ఇశ్రాయేలీయులు బలిపీఠము వద్ద బలి అర్పించినప్పుడు మరియు బలి అర్పణలో పాలును భుజించారు (లేవీయకాండము 7:15; 8:31; ద్వితీయోపదేశకాండము 12:17, 18), బలి అర్పణ క్రమములో వారు పాల్గొన్నారు మరియు పాలిభాగస్థులయ్యారు మరియు దేవుని ఆరాధనలో పాల్గొన్నారు. ఒక విగ్రహానికి గాని విగ్రహ సంబంధమైన దేనికైనా మాంసమును అర్పించినప్పుడు, అన్య దేవతలను ఆరాధించువారు అర్పించిన దానికి పౌలు ఏమి అనుట లేదు, వారు దయ్యములకు అలాగు చేస్తారు మరియు కొరింథీయులు దయ్యములను ఆరాధించువారితో పాలిభాగస్తులుకాకూడదని పౌలు చెప్తున్నాడు. ఒకడు రెంటితో – క్రీస్తులోను మరియు దయ్యములలోను పాలిభాగస్తులు కాకూడదు.[12]

అయినప్పటికీ పౌలు ముఖ్య విషయము ఇక్కడ ప్రభువు రాత్రి భోజనముకాదు (1 కొరింథీయులకు 10:16–22), కొరింథీయులను హెచ్చరించుచున్నప్పుడు దయ్యములను పూజించుటలో పాలు పొందుటను వ్యతిరేకించడానికి సంబంధించిన వాస్తవాలను బోధించాడు.

## 1 కొరింథీయులకు 11:17-34

1 కొరింథీయులకు 11:17-34లో, ప్రభువు రాత్రి భోజనమును గైకొనుటను గౌరవించనివారిని చక్కదిద్దుటకు అపేక్షించాడు. వారు భుజించునప్పుడు క్రీస్తుతో వారి బాంధవ్యము వృద్ధిచేసుకొనుటకు బదులుగా, వారు దానిని కీడు చేసుకొనుచున్నారు (1 కొరింథీయులకు 11:17). యథార్థముగా ప్రభువు రాత్రి భోజనమును గైకొనుచున్నవారి మధ్యన మరియు ఆత్మీయముగా పాల్గొననివారి వలన కక్షలు పెరిగెను. అనివార్యముగా, యథార్థవంతుల మధ్య యథార్థవంతులుకానివారి మధ్యన కలహములు పుట్టును (1 కొరింథీయులకు 11:18, 19; మత్తయి 10:34-36; లూకా 12:51-53 ఆలోచించుము).

"రాత్రి భోజనము" ఈ సందర్భములో సాయంత్రపు ఆచరణ అని బలవంతపు అర్థము చేసుకోకూడదు. అది యేసు నిర్ణయించి స్థాపించిన దానిని తెలుపుతుంది - మరియు రోజులో ఆచరించవలసిన సమయము కాదు. అది ప్రభువు రాత్రి భోజనము, ఎందుకనగా ఆయన దానిని స్థాపించాడు మరియు ఆయన గౌరవార్థము అది ఉన్నది (1 కొరింథీయులకు 11:23-25).

### పౌలు ఉద్దేశము (11:18)

"ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటె ఒకడు ముందుగా తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు" అని పౌలు వ్రాసినప్పుడు పౌలు ఉద్దేశము ఏమిటి (1 కొరింథీయులకు 11:21)? మూడు సంభావ్యతలు గలవు:

(1) "కొరింథీయులు 'ప్రేమవిందులకు' (యూదా 12 చూడు) ప్రభువు రాత్రి భోజనముకంటె అధిక ప్రాముఖ్యతనిస్తున్నారు. అధిక ఐశ్వర్యము గలవారు వారు తెచ్చుకున్నవాటిని పేదలతో మరియు/లేదా బానిసలతో పంచుకోకుండ తినుచుండిరి."

ఈ వివరణలో సమస్య ప్రభువు రాత్రి భోజనము, అగాపే విందు కాదు, అది పౌలు ముఖ్యమైన వాదమై ఉండెను. కొందరు పేదలతో భోజనమును పంచుకోకుండా భుజించుటను ఆయన తప్పు దిద్దుట *లేదు*, కాని ప్రభువు రాత్రిభోజనమును అపవిత్రపరచుటను తప్పుదిద్దుతున్నాడు. బహు ధనవంతులను ఎందుకు వారి ఆహారమును, అవసరతను గురించి పౌలు ఎందుకు వారికి బోధించుటలేదు? స్పష్టముగా కనబడునది, వారు ఆహారములేనంత పేదవారు కాదు, వారి ఇంటివద్ద భుజించుమని వారికి చెప్పాడు (1 కొరింథీయులకు 11:22, 34) కొందరు ఆహారము తెచ్చుకున్నారు, మరికొందరు తెచ్చుకొని యుండలేదు.

ప్రభువు రాత్రి భోజనము భుజించుటకు క్రైస్తవులు కూడినప్పుడు సాధారణ భోజనము అంగీకరించదగినట్లైతే, దానికి సంబంధించి ఈ భోజనము భుజించుటకు తగిన నిర్వాహణను పౌలు బోధించి యుండేవాడు. దానికంటె, కొందరు వారి రాత్రిభోజనమును ప్రభువు రాత్రి భోనమునకు బదులు లేదా దానితో కలిపి భుజించుట ద్వారా దానిని దుర్వినియోగము చేయుచున్నారు. వారి రాత్రిభోజనమును ప్రభువు రాత్రి భోజనమునకు బదులు లేదా దానితో కలిపి భుజించుట ద్వారా దానిని దుర్వినియోగము చేయుచున్నారు. వారు ప్రభువు రాత్రి భోజనమునకు సరైన గౌరవమును ఇవ్వడం లేదు. అందువలన, ప్రభువు రాత్రి భోజనమును అపవిత్రపరచి సాధారణ భోజనమునకు దానిని మార్చుట కంటె దానిని ఇంటివద్దే భుజించని

వారిని పౌలు గద్దించాడు. వారు సాధారణ భోజనము భౌతిక ఉపయోగము గలదని, మరియు ప్రభు రాత్రి భోజనము ఆత్మ సంబంధమైన దీవెనలకు ఉద్దేశింపబడిన వ్యత్యాసమును తెలుసుకోవాలని పౌలు ఉద్దేశమై ఉంది. వారి భౌతిక సంబంధమైన ఆకలిని భోజనముతో వారి ఇండ్లలో సంతృప్తి పరచుకొనవలసిన వారైయున్నారు, ప్రభువు రాత్రి భోజనము ప్రభువుతో చేసేదాని సమావేశమునకు బాహ్యముగా దానిని చేయాలి.

Anthony C. Thiselton ఖచ్చితముగా ఈలాగు వ్రాశాడు, '*అగాపే* (ప్రేమవిందు)' గురించి ఒక కాలములో జరిగిన సంగతిని పొరపాటున మరియొక కాలమును ఆరోపించే ముందుగా ఏర్పాటు చేసుకొనిన ఏదైనా దానితో మనము 17–34 వచనముల దగ్గరకు రాకూడదు."[13] Newman దీనితో ఏకీభవించాడు:

> ఆ కాలంలో Tertullian సాక్ష్యమును కల్గియున్నాడు, వారు [అగాపే భోజనమును] ప్రభువు రాత్రి భోజనముతో సంబంధము పెట్టుకోలేదు; ఆయన ఈ విధముగా తెలియజేశాడు … ప్రభువు సంస్కారమును (ప్రభువు రాత్రి భోజనము) భోజన సందర్భమున స్థాపించాడు. కాని సంఘము దానిని అలా ఉత్సవము చేయకూడదు, దానికంటె ప్రాతః కాలము ముందు చేయకూడదు. రాత్రిపూట రహస్య పరిచర్యల సమయము విడువకుండా బోధించుట మరియు ఈస్టర్ పండుగ జాగారము ఆచరించుటకన్న ప్రభువు రాత్రి భోజనమును ఏ సాధారణ భోజనముల కంటె ముందుగా క్రమముననుసరించి ఆచరించవచ్చును … ప్రభువు రాత్రి భోజనము ఉపవాసము ఉండి తీసుకోవాలి అనే సిద్ధాంతము, ముందుగా సాధారణ భోజనము తర్వాత ప్రభువు రాత్రి భోజనము చేయవచ్చుననే దానికి ఏవిధమైన సంబంధము లేదు, మరియు ప్రత్యేకముగా అగపే విందు, సాయంత్రము తీసుకొనబడుతుందని పరోక్షముగా Tertullian సాక్ష్యమిచ్చాడు.[14]

(2) "కొందరు సభ్యులు ప్రభువు రాత్రి భోజనమును సాధారణ భోజనముగా భుజిస్తున్నారు, ప్రభువు రాత్రి భోజనమునకు బదులుగా వారి రాత్రి భోజనమును భుజిస్తున్నారు. ఈ సందర్భములో, ఏ యితర భోజనము బల్లమీద లేదు కేవలము రొట్టె మరియు ద్రాక్షారసము ప్రభువు రాత్రి భోజనము కొరకు ఉపయోగించుటకు ప్రయోజనకారియైనవి. జనులు ఈ చిహ్నములను యేసును జ్ఞాపకము చేసుకొనుటకు, దానికిబదులుగా లేదా దానితో కలిపి వారి ఆకలిని సంతృప్తిపరచుకొనుటకు భుజిస్తున్నారు."

ఈ వివరణ బలహీనతకు పౌలు వివరణ సమాధానము చెప్పదు "ప్రతివాడు తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు" (1 కొరింథీయులకు 11:21). చాలామంది వారి భోజనము తెచ్చుకొని దానిని తినుచున్నారు అని తోచుచున్నది. ప్రభువు రాత్రిభోజనము భుజించుటకు చాలినంత రొట్టె మరియు త్రాగుటకు సరిపోయినంత ద్రాక్షారసము ఉంటుందా అని మనము కూడ ఆశ్చర్యపోవాలి.

(3) "క్రైస్తవులు వారి భోజనము తెచ్చుకొనియుండిరి లేదా ఆతిథ్యదాత భోజనము ఏర్పాటు చేసియుండవచ్చును." H. L. Goudge ఈ అభిప్రాయమును కల్గియున్నాడు. "బహుశ … పౌలు భావన ఏదనగా ప్రతివారు తమంతట తాము ముందుగా ఏర్పాటు చేసుకొనిన దానిని తిన్నారు, అందరు ఉమ్మడిగా ఆహారమును పంచుకునే బదులు అలాగు చేశారు."[15]

Thiselton's వ్యాఖ్యానాలు తగిన ఆలోచనలను కల్గిస్తాయి:

ఈ కారణమువలన వారికి బుద్ధిచెప్పునదేమనగా ప్రైవేటు పార్టీ ఉత్సవము లేదా ప్రైవేటు డిన్నర్ చేసుకోవాలంటే, దానికొరకు వారి ఇండ్లను ఉపయోగించాలి. వారు నిజముగా ఆర్థిక లేదా సామాజిక కారణమువలన బలవంతపెట్టబడి రెంటిని చేయుటకు ఒకే ఇంటిలో చేశారా?[16]

ఆయన రెండు పరిశీలనలతో కొనసాగించాడు:

ఇక్కడ పౌలు జంట విరుద్ధమైన వాటిని బయటకు తీస్తున్నాడు: (a) నీకు ఒక ఇల్లు ఉంటే, ప్రభువు రాత్రి భోజనము నీతో జరుపుటకు అతిథులను ఆహ్వానించునప్పుడు సమయాన్ని సమానంగా వారికి పంచలేవు, నీవు మీ ఇంటిలో సహ విశ్వాసులతో సంఘముగా కూడినప్పుడు వారితో సమయాన్ని సమానంగా పంచలేవు; (b) "పవిత్ర స్థలము" మరియు చాలా ప్రత్యేకముగా "పవిత్ర సమయం" తిరుగులేకుండా వ్యక్తి యొక్క గృహమును ఆరాధనకు ఉపయోగించుటకు ఇంటి పనులకు అదే స్థలాన్ని ఉపయోగించుటకు గందరగోళం అవ్వవలసియుండదు.[17]

నిశ్చయముగా చేయుటకు వారు ప్రభువు రాత్రి భోజనమునకు వారి భోజనమునకు మధ్య వ్యత్యాసము చేశారు, వారి భోజనములను ఇంటివద్ద చేయుమని పౌలు బోధించాడు. వారి కూడికకు వ్యక్తిగతమైన భౌతిక అవసరాలను సంతృప్తిపరచుకునేదానికంటే ఆత్మసంబంధమైన ఉపయోగము ఉండాలి.

**పౌలు ప్రతిక్రియ (11:22)**

భుజించేవారిని పౌలు ఈలాగు అడిగాడు, "దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా?" (1 కొరింథీయులకు 11:22) కొందరు పూర్తిగా నిరుపేదలైనవారు మరియు ఏమియూ తినుటకు లేనివారని పౌలు అంటున్నాడా? బహుశ కాదు, ఆహారములేనివారికి ఇంటివద్ద ఆహారమున్నది మరియు వారికి ఆహారము పుచ్చుకొనుటకు ఇండ్లున్నవి. వారు ఆకలిగొనియుంటే ఇంటివద్దనే భుజించుమని పౌలు చెప్పాడు (1 కొరింథీయులకు 11:34). వారికి తినడానికి ఏమి లేకపోతే ఆయన మరి ప్రత్యేకముగా చెప్పేవాడే. వారిని "పేద" (*ptoxos*) అని సంబోధించేవాడు మరియు "కల్గినవారు" పేదలతో "లేనివారితో" ఇంటివద్ద తిను అని చెప్పే బదులు వారితో పంచుకోమని చెప్పేవాడు.

ఆ రోజున ప్రయాణమువలన, పట్టణములో సభ్యులు విస్తరించియున్నందున ఒకే సమయంలో రావడానికి కష్టతరమై యుండవచ్చును. బహుశ ఆరాధన పరిచర్యలు కొన్నిసార్లు ఎక్కువ నిడివిగా ఉండియుండవచ్చును. స్పష్టముగా కనబడుచున్నదేమనగా, కొందరు ప్రభువు రాత్రి భోజనమును ఆచరించుటను గౌరవించేదానికన్న ఎక్కువగా వారి సొంత ఆకలిని తీర్చుకొనుటకు ఎక్కువ సంబంధము కల్గియుండిరి. వారు ఇతరుల ఆహారము తెచ్చారో దానితో సంబంధం లేకుండా వారి భోజనమును భుజించుట ప్రారంభించారు. వారు ప్రభువురాత్రి భోజనము చేయుటకు ముందు ఇతరుల కొరకు ఎదురు చూడాలని పౌలు వ్రాశాడు. భోజనమునకు సంబంధించి, "తినుటకు మరియు త్రాగుటకు" వారికి ఇండ్లు కలవని వారికి గుచ్చి చెప్పాడు (1 కొరింథీయులకు 11:20-22).

ప్రభువు రాత్రి భోజనము జరుగుతున్నప్పుడు సాధారణ భోజనమును భుజించేవారు. ఇతరుల ఆరాధనను భంగపరచేవారు, గందరగోళం మరియు విభేదాలను కల్గిస్తున్నారు మరియు

ఆయనను గౌరవించుటకు నిష్కపటమైన ప్రయత్నం చేసేవారిని అగౌరవపరుచుచున్నారు. విధేయులైన క్రైస్తవులను తిరస్కారము చూపుటయేగాక తినుటకు ఏమి తెచ్చుకొననివారిని లేదా తినుటకు ఏమి ఎన్నుకోనివారి ముందర తినుటవలన వారిని సిగ్గుపరచుచున్నారు.

ఓర్పులేనివారిగా ఉండకుండ, ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనేవారు ఇతరులకొరకు వారు దానిని కలిసి భుజించునట్లు ఒకరికొరకు ఒకరు ఎదురుచూడాలని బోధించాడు. Fred Fisher's వ్యాఖ్యానము వాస్తవమైయున్నది: "*మీరు భుజించుటకు కూడివచ్చినప్పుడు* ప్రభువు రాత్రి భోజనపు ఉత్సవము జరుపుటకు చేయవలసిన సూచనలను గుర్తించాలి."[18]

1 కొరింథీయులకు 11:33, 34లో పౌలు 21వ వచనంలో తెలిపినవారికి చీవాట్లుపెట్టాడు, ఎవరు వారి భోజనమును ముందు చేస్తారో వారి ప్రధాన్యతను దానికి యిస్తున్నారు, "ప్రభువు రాత్రి భోజనము సాధారణ విందు కాదు; ఏ మానవుడు అతని ఆకలిని సంతోషపెట్టుటకు ప్రభువు రాత్రి భోజనము ఒక స్థలముగా ఉద్దేశించబడలేదు."[19]

పౌలు సహోదరులను వారి కూడికలలో ప్రభువు రాత్రి భోజనమును గౌరవించుటకు ప్రోద్బలము చేశాడు మరియు సాధ్యమైన ప్రతి ఆటంకమును తొలగించుటకునూ ప్రోద్బలము చేశాడు.

### ప్రభువు రాత్రి భోజనమును స్థాపించుటపై పౌలు బోధ (11:23–26)

ప్రభువు రాత్రి భోజనమును యేసు స్థాపించినప్పుడు పౌలు లేనందువల్ల, అతను ఇతరులనుండి నేర్చుకున్నాడని కొందరు సూచించారు. Oscar Cullmann నొక్కి ఈలాగు చెప్పాడు, "మనము అతని సొంత మాటలను నమ్మినట్లైతే (1 కొరింథీయులకు 11:23), [అది] అతనికి ప్రత్యేక దర్శనమువలన తెలుపబడెను."[20] పౌలు ఈలాగు వ్రాశాడు, "నేను ప్రభువువలన పొందితిని" అది ప్రశ్నను పరిష్కరిస్తుంది.

ప్రభువు రాత్రి భోజనమును గౌరవించనందుకు కొరింథీయులను తర్వాత చీవాట్లు పెట్టుచున్నప్పుడు, పౌలు ప్రభువు భోజనపు ఉద్దేశము మరియు దాని అర్థమును వివరించుటకు ఖచ్చితమైన సందర్భమును అపేక్షించాడు. కూడుట వలన సమాజిక సంఘటన లేదా భౌతిక అవసరములను సంతృప్తి పరచుకొనుటకంటె గొప్ప ఉపయోగమును క్రైస్తవులు కల్గియున్నారు. మనము రొట్టె మరియు పాత్రలో యేసు దేహము మరియు రక్తము ఆయన ఉన్నట్లుగానే మనము అదే విధముగా భక్తిపూర్వకముగా పాలుపొందాలి.

గ్రీకు పదము "రాత్రి భోజనము" (*deipnon*; 1 కొరింథీయులకు 11:21) ఒక నామవాచకము కేవలము "రోజులో ప్రధాన భోజనము"[21] అని అర్థము (మత్తయి 23:6; మార్కు 6:21; 12:39). క్రియా పదము (*deipneo*; 1 కొరింథీయులకు 11:25) "supped" (KJV) లేదా "supper" "రాత్రి భోజనము" అని అది నామవాచకము అయినప్పటికి (NKJV; NASB; NIV) తర్జుమా చేయబడెను. నామవాచకము క్రియాపదమైనా రోజుల్లో భోజనము చేసే సమయాన్ని సూచిస్తాయి. క్రియా పదము ఈలాగు నిర్వచించబడెను, *"భోజనముచేయి (రోజుల్లో సమయము లేదా ఏ రకపు ఆహారము అనే సంబంధం లేకుండ), భుజించు, లూకా 17:8; 22:20; 1 కొరింథీయులకు 11:25 … ప్రకటన 3:20."*[22] అది ప్రభువు రాత్రి భోజనముగా తర్జుమా చేయబడి యుండ వచ్చును. ఎందుకనగా ఆ రోజుల్లో యేసు దానిని స్థాపించిన సమయమును బట్టి, కాని దాని అర్థము "ప్రభువు భోజనము" లేదా "ప్రభువు

విందు.” “భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తుకొని” (1 కొరింథీయులకు 11:25) అనునది సరియైనది; “రాత్రి భోజనము” అనే పదము క్రియా పదమైనందున, ఎక్కువ సాహిత్యపు తర్జుమా “భోజనమైన పిమ్మట,” లేదా “ఆయన భుజించిన పిమ్మట” అని అర్థము కావచ్చును. యేసు ప్రభువు రాత్రి భోజనమును స్థాపించకముందు పస్కా భోజనమును పూర్తి చేశాడు అనేది భావన.

Albert Barnes ఈ ముగింపును బయటకు తీశాడు:

> … ఇదంతా సాధారణ క్రైస్తవ పండుగ భోజనము ఆచరించి తరువాత సంభవించినది. అది చేయకూడదు, కాబట్టి దానిలో భాగమవ్వకూడదు, లేదా అది బొత్తిగా ఒక పండుగ లేదా విందుగా ఉద్దేశింపబడలేదు. విందుగా, ఆ సందర్భాన్ని భావించినట్లు కన్పిస్తుంది, అలా జరుగకూడదని చూపించుటకు అపొస్తలులు దీనిని ప్రవేశపెట్టారు.[23]

యేసు తన అనుచరులు తనను జ్ఞాపకము చేసుకొనుట ప్రభువు రాత్రి భోజనమును చేయమని వారికి బోధించాడు (24, 25 వచనాలు).

> యేసు తన నామమందు బల్లచుట్టు సమావేశమయ్యే నిజమైన ఇశ్రాయేలీయుల కొరకు ఆయన ద్వారా విమోచనను “జ్ఞాపకము” చేసుకొనుటకు తిరిగి “స్మారక చిహ్నమును” స్థాపించుచున్నాడు.[24]

సంఘము రాత్రి భోజనమును ఆచరించినంత కాలము, మనము “ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురపరచుతాము” (26 వచనం). “ప్రచురము” చేయుటకు (*kataggello*) అనేది ప్రకటించుటయై యున్నది. ప్రభువు బల్లను నిర్వహించువారు ఆయన సిలువ మ్రానుపై మేకులతో కొట్టి చంపబడిన ఆయనను గురించి మాట్లాడుట యేసును ప్రచురించు ఒక విధానము. రొట్టె మరియు పాత్ర యేసు మన పాపముల కొరకు బలి అయ్యెనని తెలుపుతాయని సంఘమునకు వారు జ్ఞప్తిచేయగలగాలి.

**పౌలు కోరిన ఫలితములు (11:27–29, 31–34)**

క్రైస్తవులు పౌలు బోధలు సరిగా అర్థము చేసుకొనియుంటే మరియు కొన్ని సరిచేసే కొలతలు తీసుకుంటే ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించి కొరింథీలో ఉద్భవించిన సమస్యలు పరిష్కరించబడేవి.

(1) *మనము అయోగ్యముగా తిని, మరియు త్రాగకూడదు* (27 వచనం). తినేవారు, వారు తినే విధానము యోగ్యమైనది కాదు అని పౌలు ఉద్దేశము. యేసు శరీరము మరియు రక్తమునకు ఎవరు యోగ్యులు కారు. భుజించేవారు ఆ నిమిషము యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకోవాలి మరియు భక్తిగా మరియు వినయ పూర్వకమైన విధానములో భుజించాలి. ఇది Thiselton సంక్షిప్తముగా చెప్పిన రీతిలో చేయగలము, “తమ్మును తాము *పరీక్షించుకొనుచు* వారి అవగాహన, వైఖరి మరియు ప్రవర్తన సరియైనవిగా క్రీస్తు శరీరము మరియు రక్తములో పాలుపొందుటలో క్రీస్తును ప్రచురించేందుకు రెంటిని విమోచన మరియు సామాజిక విషయములలో నిర్ధారించుకోవాలి.”[25]

(2) *మనము “ప్రభువు శరీరము మరియు రక్తమును గూర్చి దోషియైనట్లుండకూడదు.”* David Prior పాటించాడు,

ఆవశ్యముగా క్రీస్తు రక్తమును కార్చుటను గురించి మీరు అపరాధులయ్యారు: అదేమనగా, నిన్ను నీవు, ఆయన సిలువ శ్రమలవలన వచ్చి ఉపకారములను పంచుకునేవారితో ఉండకుండ ఉంచుకో, కాని ఆయన సిలువకు అప్పగించుటకు బాధ్యులైనవారితో ఉండుము.[26]

Richard B. Hay's వ్యాఖ్యానము ఈ సంగతిని హెచ్చుగా చెప్తుంది, కాని అది విచారణకు ఆలోచించుటకు తగినది:

వారు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో పాపము చేయుచున్న వారివలె తప్పిపోయిన క్రైస్తవులవలె ఉన్నారు, "తమ విషయములలో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు" (హెబ్రీయులకు 6:6).[27]

ఏ వ్యాఖ్యానము యేసు మీద కాకుండ ఆయన శరీరము రక్తముమీద ఎక్కువ నొక్కి చెప్పేది ఏది ఉండదు. ఏది ఎలాగున్నా, ఈ చిహ్నములకు గౌరవము లేకపోవడము వాటిని తెలిపే యేసును చూడలేకపోవడము అవుతుంది. "ప్రభువు శరీరము మరియు రక్తమునకు వ్యతిరేకముగా ఉంచుట బహుశ ప్రభువుకు వ్యతిరేకముగా కోపము పుట్టించడము అని ఆలోచించడం ఉత్తమము అవుతుంది."[28]

(3) *ప్రభువు రాత్రి భోజనములో మనము మన ఉపయోగము మరియు ఉద్దేశములను నిశ్చయము చేసికొని మనలను మనము జాగ్రత్తగా "పరీక్షించు" కోవాలి* (28, 31, 32 వచనాలు). పాల్గొనిన వీరు వారు యోగ్యులో కాదో అని వారి జీవితములో వారి హృదయములోని పాపములను పరీక్షించుకొన్న వారని పౌలు సూచించుట లేదు. దానికంటె వారు వారి ఉద్దేశములు నిజమైన వైఖరిని కల్గియున్నవని నిశ్చయించుకొనవలసియుంది. మరియు రాత్రి భోజనమునకు సంబంధించి అవగాహన కల్గియున్నారని వారు పరీక్షించుకొనవలసియున్నది. "ఒకడు బల్ల విషయమై యోగ్యుడని లోతైన వ్యక్తిగత అంతః పరిశీలనకు ఇది పిలుపు కాదు."[29]

(తాను) పరీక్షించుటకు తన్ను తాను అతని హృదయపు వైఖరిని, అతని బాహ్య ప్రవర్తన, మరియు అతని నిజమైన స్వభావమును అవగాహన కలిగియుండు మరియు రాత్రి భోజనపు ఉద్దేశమును తెలుసుకొనియుండాలి ... తన్ను తాను పరీక్షించుకొనుటవలన తినకుండ మరియు త్రాగకుండ అతని సొంత తీర్పు ద్వారా క్రీస్తు మరణమును జ్ఞాపకము చేసే రాత్రి భోజనము ప్రాముఖ్యతను గుర్తించకుండ ఉండేదానికి వ్యతిరేకముగా విశ్వాసులు కాపాడబడతారు.[30]

(4) *భుజించునప్పుడు తీర్పు తీర్చుకొనుటకు మనము సమయాన్ని తీసుకోవాలి* (29, 30 వచనాలు). "న్యాయము తీర్చు" (*diakrino*) అనేది ప్రభువు రాత్రి భోజనమునకు మరియు సామాన్యమైన, సాధారణమైన ఆహారము మధ్య వివేచన చేయుటను తెలిపేందుకు ఉపయోగించబడినది. మనలను మనమే విమర్శించుకోవాలి (31 వచనం). అందువలన యేసును సంతోషపరచే విధముగా మనము ప్రభువు రాత్రి భోజనములో పాల్గొంటాము. అదే పదము, *diakrino* ("విమర్శ") రూపమును, 31వ వచనంలో ఉపయోగించినది. 29వ వచనముకంటె వేరు సందర్భములో ఉపయోగించబడెను, కొందరు 3వ వచనంలో దానికి వేరొక అర్థమును వెదికారు. ఇది సమర్థించబడలేదు.

> 29వ వచనములో ఉపయోగించిన క్రియకు అదే తర్జుమా చేయడం కొంతట్టుకు వికారముగా ఉంది ..., కానీ ప్రతి సందర్భములో అర్థము వాస్తవముగా ఒకటే. ఒక విషయము శరీరము మనము అలాంటి పరిపూర్ణమైన *(dia-)* తీర్పు *(-krinein)* విషయము (లకు) సరైన తాత్పర్యపు పరిశోధనను మనలను మనము తేటగా చేసుకోవాలి.[31]

31 వచనంలో దేవుని తీర్పులో పాలుపొందినవారు శాశ్వతముగా దండించబడెదరు లేదా దండించబడరు అనే దానిని నిర్ధారించుటకు వారు బలహీనులు, రోగులు లేదా నిద్రించువారు. దానికంటె, సరియైన ప్రవర్తన లేనివారిని దిద్దుటకు ఆయన తీర్పు తీర్చే క్రమ శిక్షణలో ఉంచగలడు (32 వచనం). Gorden Fee యిలా కనుగొన్నాడు,

> రోగులు, లేదా నిద్రించినవారిని శాశ్వత నష్టముతో భయటపెట్టాలని పౌలు భావనకాదు, దానికంటే, అలాంటి "తీర్పు" దైవిక "క్రమశిక్షణగా" అర్థము చేసుకోవాలని దానితో ప్రేమించే దేవుడు తన పిల్లలను సరిచేస్తున్నాడు. అలాంటి క్రమశిక్షణ ఉద్దేశము "మనము అంత్య తీర్పులోనికి వచ్చినప్పుడు, మనము లోకముతోపాటు శిక్షింపబడకుండ ఉండాలని. ..."[32]

ప్రభువు శిక్షకు సంబంధించి ఈ ముగింపు ఖచ్చితమైనదైతే, 30వ వచనంలో ఆత్మ సంబంధముగా నిద్రించినవారిని గురించి మాట్లాడియుండి ఉంటాడు, భౌతికముగా చనిపోయినవారిని గురించి కాదు. దేవుడు చనిపోయినవారిని శిక్షించితే అందువలన వారి జీవితము సంస్కరింపబడతాయా? వారు వారి జీవన విధానమును చక్కదిద్దుకోగలరా లేదా వారు ప్రభువు రాత్రిభోజనమును అయోగ్యముగా భుజించుటను దిద్దుకోగలరా?

మనలను మనము విమర్శించుకొని మరియు ప్రభువు రాత్రి భోజనములను సరిగా చూచినట్లైతే, దుఃఖించే ఆత్మ సంబంధమైన బలహీనత, వ్యాధి మరియు నిద్రనుండి లేపుటకు ప్రభువు శిక్ష మనకు అవసరమై ఉండదు. ఎవరు ప్రభువు రాత్రి భోజనమును అయోగ్యముగా భుజిస్తారో ఆత్మ సంబంధముగా మైకము మరియు దుర్భలమవుతారు; అందువలన, వారు విమర్శించుకోవాలి మరియు ప్రభువుచేత శిక్షింపబడాలి (1 కొరింథీయులకు 11:31, 32).

(5) *మనము "శరీరము" మీద ఏకాగ్రత కల్గియుండాలి.* శరీరపు అర్థమును గురించి మూడు సాధ్యాలు సూచించబడెను. "మొదటిది, శరీరము సంఘమై యుండవచ్చును. శరీరము అనగా ప్రభువు రాత్రి భోజనమును కలిపి ఉత్సవము జరపుకునే సంఘమైయుంటే తీర్పు వస్తుంది. ఎందుకనగా, వారి దైవికమైన సహవాసపు స్వభావాన్ని వివేచించరు గనుక, ...[33] రెండవది, ఇది ప్రభువు రాత్రి భోజనమునకు సంబంధించినదై యుండవచ్చును, "నీ కొరకు చనిపోయిన యేసు మరణములో పాలుపొందునట్లు పాలుపంపులు పొందేవారిని" చేర్చుతుంది.[34] మూడవది, యేసు భౌతిక దేహమనే అర్థము ఉండవచ్చును. క్రీస్తు శరీరము ఎక్కడైనా సంఘమునకు సంబంధించినదైయున్నప్పటికీ, ఈ సందర్భములో "శరీరము" అనగా సంఘమని ఉపయోగించలేదు (11:24, 27). ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందేవారికి సంఘము గురించి సరియైన దృక్పథం ఉండాలనేది వాస్తవము. కాని ఈ విషయంలో "శరీరము" సిలువ మీద యేసు అర్పించిన దేహముగా కనబడుతుంది.

కొందరు "శరీరము" విశ్వాసుల సమూహము అని ఎవరు స్థిరముగా వాదిస్తారో "శరీరము" యేసు దేహమును ప్రతిబింబించే రాత్రిభోజనము అయితే, అప్పుడు "రక్తము

ఎందుకు ప్రస్తావించబడలేదు?”[35] అలాంటి ఒక ప్రశ్న అడుగబడవచ్చును: “1 కొరింథీయులకు 10:21లో, ప్రభువు బల్లకు సంబంధించి ఎందుకు పాత్ర మాత్రమే ప్రస్తావించబడింది. రొట్టె ఎందుకు ప్రస్తావించబడలేదు?”

ఈ క్రింది వ్యాఖ్యానములు ఎందుకు ప్రభువు దేహమును గురించి శ్రేష్ఠమైన భావనను ఎందుకు వివేచించలేకపోయినవో వివరించవచ్చును:

> బహు నమ్మదగిన వ్యాఖ్యానము ఇది అవ్వవచ్చును, “అతను [పాల్గొనువాడు] రొట్టె మరియు ద్రాక్షారసము ప్రభువు మనకొరకు తన్నుతాను బలి అర్పించుకొనిన దానికి సాదృశ్యమని గుర్తించలేకపోతే.”[36]

> అగౌరవమునకు గుర్తు అవి దేనిని సూచిస్తున్నాయో దానిని అగౌరవపరచడము; మరియు కొరింథీయులు ఉపయోగించునట్లు రొట్టె మరియు ద్రాక్షరసమును ఉపయోగించుట క్రీస్తు మరణమునకు చిహ్నములు, కాబట్టి వారు చేసిన వాటిని తిరస్కారముతో జ్ఞాపకము చేసుకొనుట అవుతుంది.[37]

> [1 కొరింథీయులకు 12:13; కొలొస్సయులకు 1:18] లోవలె *శరీరము* సంఘము అవుతుందని కొందరు భావిస్తారు. కాని 27వ వచనములో దాని అర్థము ఏమిటో దానికి భిన్నముగా ఆలోచించుట వాస్తవమైన కారణముగా కనిపించదు.[38]

Fisher, కొద్దిగా వేరు విధముగా, ఈ వ్యాఖ్యానముతో ఏకీభవిస్తాడు:

> ప్రభువు రాత్రి భోజనము మరియు సాధారణ భోజనమునకు మధ్య వ్యత్యాసమును స్పష్టముగా తెలుసుకొనక పోవడము పాపము కాదు, కాని ప్రభువు రాత్రి భోజనము దేనిని సూచిస్తున్నాయో దానిని చూడలేక పోవడము పాపము. రొట్టె శరీరమునకు, యేసు జీవితమునకు సాదృశ్యము. ఒకడు దానిని *జ్ఞాపకము చేసుకొనకుండా భుజించడం, శరీరమును వివేకములేకుండ అతను తినడం అవుతుంది,* ప్రభువు రాత్రి భోజనపు ఆత్మీయ అర్థమును అనుభవించకుండ సంఘపు కార్యములలో పాలుపొందటం పాపము అని పౌలు తలంచాడు.[39]

ఎవరు రొట్టె మరియు పాత్రలో యేసు యొక్క బలి అర్పించిన దేహము మరియు రక్తము అవి దేనిని సూచిస్తున్నాయో వాటిని ఎవరు అలా చూడరో వారు తమంతట తాము తీర్పుకు తేబడుచున్నారు (1 కొరింథీయులకు 11:29). “తీర్పు” (*krima*) “నింద” అని కూడ అర్థమిస్తుంది (మత్తయి 23:14; లూకా 23:40; 1 తిమోతి 3:6; యూదా 4). నిందనుండి తప్పించుకొనుటకు, పాల్గొనేవారు లోలోపల పరీక్షించుకొనవలెను మనము ప్రభువు రాత్రి భోజనమును చేయునప్పుడు సరియైన భక్తిని కనుపరచవలెను.

### అయోగ్యమైన ఆచరణమును గురించి పౌలు హెచ్చరిక (11:30)

ఆత్మ సంబంధమైన మేలులు ప్రభువు రాత్రి భోజనములో సరిగా మరియు భక్తి పూర్వకముగా పాలుపొందుటవలన పొందవచ్చును; అయినప్పటికి, అలా చేయలేకపోవడమువలన బలహీనత, జబ్బుపడడం, మరియు నిద్రించుట సంభవిస్తాయి (1 కొరింథీయులకు 11:30). ప్రభువు రాత్రి భోజనమును అగౌరవముగా ఆచరించే క్రైస్తవుల భౌతికమైన హానివలన బాధపడతారని, ఇతర వ్యాఖ్యానికులవలె పౌలు భావిస్తున్నాడా, లేదా విడిచిపెట్టిన అనేకులు

ఆత్మ సంబంధమైన హానివలన బాధపడతారా? అయోగ్యముగా ప్రభువు రాత్రి భోజనమును చేయుటవలన ప్రజలు ఎందుకు భౌతికమైన బలహీనత, జబ్బుపడడం లేదా చనిపోవడం జరుగుతుంది? ఆత్మీయ సమస్యలు ఎక్కువ ఫలితం అవ్వవచ్చును. ఈ పదములు ఎలా ఉపయోగించబడినవో ఆలోచించుము.

"బలహీనమైన" (*asthenes*) భౌతిక రోగము లేదా బలహీనతను తెలుపును (మత్తయి 25:39; అపొస్తలుల కార్యములు 4:9; 5:15). అది ఆత్మీయ బలహీనత అని కూడ అర్థము (మత్తయి 26:41; రోమీయులకు 5:6; 1 కొరింథీయులకు 4:10; 8:7, 10; 9:22; గలతీయులకు 4:9; 1 థెస్సలొనీకయులకు 5:14). "*Astheneia*," అను నామవాచకము, రెంటికి భౌతికమైన (మత్తయి 8:17; లూకా 5:15) మరియు ఆత్మీయ బలహీనత (రోమీయులకు 6:19; 8:26; గలతీయులకు 4:13; హెబ్రీయులకు 4:15; 5:2; 7:28)కు ఉపయోగించబడెను. *Aestheneo* అనే క్రియవలె "రోగియైన" మరియు "బలహీనమైన" – భౌతికముగా (మత్తయి 10:8; 25:36; లూకా 7:10; ఫిలిప్పీయులకు 2:20) లేదా ఆత్మీయముగా (అపొస్తలుల కార్యములు 20:35; రోమీయులకు 4:19; 8:3; 14:1, 2, 21; 1 కొరింథీయులకు 8:9, 11, 12) అని తర్జుమాచేయబడెను.

"రోగియైన"గా (*arrostos*) ప్రాథమికముగా శరీర సంబంధమైన రోగము అని అర్థము (మత్తయి 14:14; మార్కు 6:5, 13; 6:18).

"నిద్ర" (*koimao*) మరణమునకు సంబంధించి ఉపయోగించబడెను (మత్తయి 27:52; యోహాను 11:11; అపొస్తలుల కార్యములు 7:60). అలాగే శరీర సంబంధమైన నిద్ర అని ఉపయోగించబడెను (మత్తయి 28:13; లూకా 22:45; అపొస్తలుల కార్యములు 12:6).

మరొక గ్రీకు పదము, "*katheudo*," కూడ, భౌతికమైన నిద్రను తెలుపుతుంది (మత్తయి 8:24; 9:24) మరియు ఆత్మీయ నిద్రను తెలుపుతుంది (ఎఫెసీయులకు 5:14; 1 థెస్సలొనీకయులకు 5:6). కొరింథీలో కొందరు ఆత్మీయముగా బలహీనులు, రోగులు లేదా నిద్రించారు అని కనిపిస్తుంది. ఎందుకనగా, వారు ఆత్మీయ భావములను మరియు ప్రభువు రాత్రి భోజనపు అర్థమును నిర్లక్ష్యము చేశారు.

### సారాంశము

కొరింథీ సంఘములో రెండు పెద్ద సమస్యలు తలెత్తినవి. కొంతమంది అన్య దేవతలు గుళ్ళవద్ద, విగ్రహములకు అర్పించిన ఆహారమును భుజించుచున్నారు. కొందరు ప్రభువు రాత్రి భోజనమునకు సరియైన గౌరవము చూపించుట లేదు. అన్యదేవతల బల్లలయొద్ద సమావేశమైనవారు విగ్రహములకు బలి అర్పించిన వాటిని తినుచు విగ్రహములతో ఆరాధించుటలో కాలము గడుపుచున్నారు అని పౌలు వ్రాశారు. ప్రభువుబల్లయొద్ద మరియు దయ్యముల బల్లలో భుజించి క్రైస్తవులు నిజమైన భక్తిని యేసుకు చూపలేరు.

ప్రభువు రాత్రి భోజనమును యేసును జ్ఞాపకము చేసికొనుటకు భుజించాలి. క్రైస్తవులుగా, ఆత్మీయ మేలులు పొందుటకు మనము విమర్శించుకుని మరియు వివేచనతో భుజించాలి. ప్రభువు భోజనము సాధారణ భోజనముతో కలపకూడదు. ఆకలిగొన్న క్రైస్తవులు తమ ఇంటివద్దనే భోజనము చేయాలి.

ప్రభువు సంఘము, క్రీస్తు శరీరములోని సభ్యులు ప్రభువు రాత్రి భోజనము పట్ల సరియైన

దృష్టి కల్గియుండాలి, మరియు ఆయనను గౌరవించునట్లు ప్రతి ప్రభువు దినమును ఆయన జ్ఞాపకార్థమైన దినముగా ఆయన స్థాపించాడని గౌరవించాలి.

---

సూచనలు

[1]ప్రభువు రాత్రి భోజనము గురించి అదనపు సమాచారం 1 కొరింథీయులకు 5:7, 8లో ఉంది. [2]Heinrich August Wilhelm Meyers, *Critical and Exegetical Handbook to the Epistle to the Corinthians* (New York: Funk and Wagnalls, 1884), 228. [3]Marvin R. Vincent, *Word Studies in the New Testament,* vol. 3, *The Epistles of Paul* (New York: N.p., 1886; McLean, Va.: MacDonald Publishing Co., n.d.), 243. [4]Ibid., 145. [5]Anthony C. Thiselton, *The First Epistle to the Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000), 756. [6]Meyers, 228. [7]Werner Elert, *Eucharist and Church Fellowship in the First Four Centuries,* trans, N. E. Nagel (St. Louis: Concordia Publishing House, 1966), 64. [8]Vincent, 243. [9]W. Harold Mare, “1 Corinthians,” *The Expositor's Bible Commentary,* vol. 10, *Romans-Galatians*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 251. [10]David Prior, *The Message of 1 Corinthians* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1985), 174.

[11]Robert Young, “Hints and Helps to Bible Interpretation (Preface number, 52),” *Analytical Concordance of the Bible,* 22d ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), n.p. [12]Mare, 251. [13]Thiselton, 852. [14]Albert Henry Newman, “Agape,” *The New Schaff-Herzog Encyclopedia of Religious Knowledge,* ed. Samuel Macauley Jackson (Grand Rapids, Mich.: Baker Book Houe, 1951), 1:80. Newman cited Tertullian *The Chaplet* 3 and *To His Wife* 2.5. [15]H. L. Goudge, *The First Epistle to the Corinthians,* Westminster Commentaries, ed. Walter Lock, 3d ed., rev. (London: Methuen & Co., 1911), 99. [16]Thiselton, 864. [17]Ibid., 865. [18]Fred Fisher, *Commentary on 1 & 2 Corinthians* (Waco, Tex.: Word Books, 1975), 190. [19]Albert Barnes, *Notes on the New Testament,* 1 Corinthians, ed. Robert Frew (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 223. [20]Oscar Cullmann, “The Lord's Supper and the Death of Christ,” in Oscar Cullmann and F. J. Leenhardt, *Essays on the Lord's Supper,* trans. and ed. J. G. Davies (Cambridge: Lutterworth Press, 1958; reprint, Atlanta, Ga.: John Knox Press, 1975), 17.

[21]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 215. [22]Ibid. [23]Barnes, 215. [24]Gordon D. Fee, *The Epistle to the Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 553. [25]Thiselton, 891. [26]Prior, 189. [27]Richard B. Hays, *First Corinthians,* Interpretation, A Bible Commentary for Teaching and Preaching, ed. James Luther Mays (Louisville, Ky.: John Knox Press, 1997), 201. [28]Fisher, 188. [29]Fee, 561. [30]Mane, 260.

[31]William F. Orr amd James Arthur Walther, *1 Corinthians*, The Anchor Bible (Garden City, N.Y.: Doubleday & Co., 1976), 268. [32]Fee, 566. [33]Orr and Walther, 274. [34]Thiselton, 893. [35]W. Harold Mare, Notes on 1 Corinthians, *NIV Study Bible* (Grand Rapids, Mich.: Zodervan Publishing House, 1955), 1751. [36]Robert G. Bratcher, *A Translator's Guide to Paul's First Letter to the Corinthians* (New York: United Bible Societies,1982), 113. [37]Archibald Robertson and Alfred Plummer, *Critical Commentary of First Corinthians* (Edinburgh: T. & T. Clark, 1911; reprint, 1936), 251. [38]Leon Morris, *The First Epistle of Paul to the Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1958), 164. [39]Fisher, 189.